

రైతుల సంక్షేమమే ధ్యేయం

● మంత్రి సంధ్యారాణి



రైతులకు చెక్కు అందజేస్తున్న మంత్రి సంధ్యారాణి పక్కన కలెక్టర్ తదితరులు

పాచిపెంట, నవంబరు19 (ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. బుధవారం పాచిపెంట మార్కెట్ యార్డులో 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు చెక్కులు అందజేశారు. అన్నదాత వ్యవసాయ మదుపుల కోసం ప్రభుత్వం ఏటా రూ. 20 వేలు ఇస్తున్నట్లు ఆమె చెప్పారు. ఈ ఏడాది ఆగస్టు 2న రూ. 7వేలు, ఇప్పుడు రెండో విడతగా మరో రూ. 7 వేలు ఇస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో కేంద్రం రూ.2 వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేల చొప్పున మంజూరు చేస్తున్నట్లు వివరించారు. ఈ మొత్తం నేరుగా రైతుల ఖాతాలకు జమవుతుం దన్నారు. మరో మూడు నెలల్లో మూడో విడతగా రూ. 6 వేలు అందజేస్తామని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 1,22,260 మంది రైతులకు రూ. 83.32 కోట్లు అందించినట్లు వెల్లడించారు. సాలూరు నియోజకవర్గంలో 31,531 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ. 21.37 కోట్లు జమైనట్లు వివరించారు. అన్నదాతల ఆర్థికాభివృద్ధికి సీఎం చంద్రబాబు అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. అనంతరం కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతుల అకౌంట్లలో నిధులు జమ కావడంతో వారి కుటుంబాలలో ఆనందం కనిపిస్తుందన్నారు. మన్యంలో

(మిగతా 8వ పేజీలో...)



కార్యక్రమంలో పాల్గొన్న రైతులు

జిల్లాలో మావోయిస్టుల

ప్రభావం లేదు: ఎస్పీ



క్రైమ్ స్పాట్ వాహనాలను ప్రారంభిస్తున్న ఎస్పీ

పార్వతీపురం, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): జిల్లాలో మావోయిస్టుల ప్రభావం లేదని ఎస్పీ మాధవరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ... 'ఢిల్లీలో బాంబు పేలుడు ఘటన తర్వాత జిల్లా పోలీస్ యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉంది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మృతి, రాష్ట్రంలో పలుచోట్ల మావోలు పోలీసులకు చిక్కడం, వారి నుంచి భారీ ఎత్తున ఆయుధాలు స్వాధీనం చేసుకోవడం తదితర పరిణమాలతో మన్యంలో విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నాం. రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్టాండ్లు, ప్రధాన కూడళ్లు, గిరిజన, మైదాన ప్రాంతాల్లో వాహనాలను చెక్ చేస్తున్నాం. మన్యంలో మావోయిస్టుల జాడ లేనప్పటికీ పోలీస్ యంత్రాంగం అన్ని ప్రాంతాలను జల్లెడ పడుతుంది. పోలీసులకు సమాచారం ఇవ్వకుండా పర్యటించరాదని ప్రజాప్రతినిధులకు సూచిం చాం. సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న చెక్ పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేశాం. మారుమూల ప్రాంతాలకు వెళ్తున్న నైట్‌హాల్ట్ ఆర్టీసీ బస్సులను అక్కడ ఉంచొద్దని ఆర్టీసీకి సూచించాం.' అని తెలిపారు. జిల్లాలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు సంచరిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలకు సూచించారు.

క్రైమ్ స్పాట్ వాహనాలతో దర్యాప్తు వేగవంతం

బెలగాం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): దర్యాప్తు వేగవంతానికి, నేరస్థులను పట్టుకునేందుకు

(మిగతా 8వ పేజీలో...)



ప్లాస్టిక్ సామగ్రి వాడొద్దు

● జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు

గరుగుబిల్లి, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): పంచాయతీల పరిధిలో ప్లాస్టిక్ వస్తువులు, పాలిథిన్ కవర్లను ఎవరూ వాడరాదని జిల్లా పంచాయతీ అధికారి టి.కొండలరావు సూచించారు. బుధవారం గొట్టివలస, మరుపెంట పంచాయతీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుకాణదారులు ప్లాస్టిక్ సామగ్రిని విక్రయించినా.. వినియోగించినా చర్యలు తప్పవన్నారు. సచివాలయాల సిబ్బంది ఆకస్మిక తనిఖీలతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్లాస్టిక్ వినియోగంతో కలిగే అనర్థాలను వివరించాలని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని తెలిపారు. అంటు వ్యాధులు ప్రబలకుండా చూడాలని, నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పంచాయతీల్లో వ్యాధులు ప్రబలితే సంబంధిత సిబ్బందే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. తాగునీరు కలుషితం కాకుండా క్లోరినేషన్ చర్యలు చేపట్టాలన్నారు. దోమలు నివారణకు విధిగా ఫాగింగ్ నిర్వహించాలని ఆదేశించారు. గృహాల నుంచి సేకరించిన వ్యర్థాలను సం పద కేంద్రాలకు తరలించాలన్నారు. ఈ పరిశీలనలో డిప్యూటీ ఎంపీడీవో గోపాల రావు, కార్యదర్శి ఎం.భార్గవనాయుడు, సిబ్బంది అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



గొట్టివలసలో ప్రజలతో మాట్లాడుతున్న డీపీవో కొండలరావు



ప్రిన్సిపాల్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి

హాస్టల్ అపరిశుభ్రతపై

కలెక్టర్ ఆగ్రహం

● పి.కోనవలసలోని గిరిజన సంక్షేమ బాలుర వసతిగృహం ఆకస్మిక పరిశీలన

పార్వతీపురం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): పాచిపెంట మండలం పి.కోనవలసలోని గిరిజన సంక్షేమ బాలుర వసతిగృహం అపరిశుభ్రతపై కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం రాత్రి వసతిగృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగదిలో పరిస్థితిని చూసి ప్రిన్సిపాల్‌పై మండిపడ్డారు. విద్యార్థులు నివసించే ప్రాంతాలు, వంటశాల, మరుగుదొడ్లు, హాస్టల్ పరిసరాలు ఎప్పుడూ పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. ఇకపై ఇటువంటి వాతావరణం కనిపిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి, సబ్ కలెక్టర్ వైశాలి తదితరులు ఉన్నారు.



వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో

గిరిజన యువత ఆర్థికంగా స్థిరపడాలి

● ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్

సీతంపేట రూరల్, నవంబరు19 (ఆంధ్రజ్యోతి): గిరిజన యువత చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా స్థిరపడాలని ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో పవార్‌స్వప్నిల్ జగన్నాథ్ సూచించారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో బుధవారం 'ప్రభుత్వ పథకాలు, జీవనోపాధులు' అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..' ఐటీడీఏ ద్వారా అందిస్తున్న జీవనోపాధి, స్వయం ఉపాధి పథకాలను గిరిజన యువత సద్వినియోగం చేసుకోవాలి. తీసుకున్న రుణాన్ని సకాలంలో తిరిగి చెల్లించాలి. ఐటీడీఏ సహకారంతో గిరిజన యువత ఏర్పాటు చేసుకునే ప్రతి యూనిట్ పరిశీలన కోసం లబ్ధిదారుల ఇంటికి వెళ్తా. సరైన ప్రణాళికతో ముందకు సాగితే ఆర్థిక అభివృద్ధి సాధించొచ్చు. రుణాల మంజూరుపై సంబంధిత బ్యాంక్‌లతో మాట్లాడి పూర్తి సహకారం అందిస్తాం.' అని తెలిపారు. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల డీఆర్‌డీఏ పీడీలు కిరణ్, సుధారాణి , ఉమ్మడి జిల్లాల ఎల్‌డీఎంలు విజయ్‌స్వరూప్, శ్రీనివాసరావు, ఐటీడీఏ ఏపీవో గణేష్, ఇండస్ట్రీయల్ అధికారులు, 20సబ్‌ప్లాన్ మండలాలకు చెందిన గిరిజన యువతీ, యువకులు పాల్గొన్నారు.

స్వచ్ఛతే లక్ష్యంగా

అడుగులు

● 'నా ఊరు.. నా బాధ్యత' నినాదంతో ముందుకు..

● పైలట్ పంచాయతీల్లో ప్రత్యేక కార్యక్రమాలు

పార్వతీపురం, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ జిల్లాయే లక్ష్యంగా కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 'నా ఊరు నా బాధ్యత' అనే నినాదంతో గ్రామాల పరిశుభ్రతకు నడుం బిగించారు. మొదటి దశలో జిల్లాలో ప్రతి మండలం నుంచి ఒక గ్రామాన్ని సూపర్‌పైలట్‌గా ఎంపిక చేయాలని నిర్ణయించారు. ఆ ప్రాంతంలో పూర్తిస్థాయిలో పారిశుధ్య పనులు చేపట్టాల్సి ఉంది. అదే విధంగా అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాల ప్రాంగణాలు, రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటాలి. సంస్కృతి, సంప్రదాయాలు, పర్యాటకం తదితర వాటిపై ఆ గ్రామస్థులకు అవగాహన కల్పించాల్సి ఉంది. చెత్తలు, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించాల్సి ఉంది. క్లీన్ జిల్లాగా మన్యాన్ని తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించి.. మహిళా సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, యువతతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహిం చాలని ఆదేశాలు జారీ చేశారు. దీనిలో భాగంగా జిల్లా యంత్రాంగం పైలెట్ గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. స్థానిక అధికా రులు, సిబ్బంది, టీచర్లతో పాటు సర్పంచ్‌లు కూడా ఇందులో భాగస్వాము లవుతున్నారు. 'నా ఊరు.. నా బాధ్యత' కార్యక్రమంలో భాగంగా గ్రామ పరిశుభ్రతపై అధికారులు సర్వే చేయాల్సి ఉంది. రోజువారీ చెత్త ఉత్పత్తి అంచనా వేసి, ప్రధాన సమస్యలను గుర్తించాలి. కాలువల నిర్వహణ, తాగునీటి సరఫరాపై ఆరా తీయాలి. పాఠశాల, అంగన్‌వాడీ, అంబేడ్కర్ భవనాలు ఉన్న ప్రాంతాల్లో గ్రామ చిత్రపటాలను ఉంచాలి. ప్రతి ఆది వారం శ్రమదానం చేయాల్సి ఉంది. పారిశుధ్యంపై అవగాహన ర్యాలీలు చేపట్టాలి. గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ శుభ్రత కమిటీలకు ఆయా కార్యాక్రమాల నిర్వ హణ బాధ్యతలు అప్పగించారు. దీనిపై సంబంధిత అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

చింతలబెలగాం పంచాయతీలో దళితుల పరిస్థితి దయనీయంగా మారింది. వారి డీ పట్టా భూములు లీజుదారుల చేతుల్లోకి వెళ్లిపోయాయి. గతంలో వారికి కేటాయించిన ఇళ్ల స్థలాలు సైతం గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జగనన్న లేఅవుట్లుగా మారిపోయాయి. చివరికి ఆ గ్రామంలో శ్మశానవాటిక, చెరువు కూడా ఆక్రమణలకు గురైంది. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసి.. ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నా.. ఎటువంటి ప్రయోజనం ఉండడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి.. పూర్తిస్థాయిలో విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.



అప్పట్లో దళితులకు ఇచ్చిన డీ పట్టా భూములు

పేదల భూముల్లో.. పెద్దల పాగా!

● చింతలబెలగాంలో దళితుల డీ పట్టా భూములు లీజుదారుల చేతుల్లోకి..
● లీజు గడువు పూర్తయినా తిరిగివ్వని వైనం
● బాధితుల ఇళ్ల స్థలాల్లో జగనన్న లేఅవుట్లు
● కబ్జాకు గురైన చెరువు, శ్మశాన వాటిక
● పట్టించుకోని అధికారులు
● న్యాయం చేయాలని బాధితుల వేడుకోలు

జియ్యమ్మవలస, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): తుమ్మలవలస రెవెన్యూ పరిధి 12 సర్వే నెంబర్లలో 6.66 ఎకరాలను 1974-75లో చింతల బెలగాం గ్రామ దళితుల్లో 12 మందికి ఇచ్చారు. 1982-84లో చింతలబెలగాం రెవెన్యూ పరిధి 9 సర్వే నెంబర్లలో ఉన్న 5.40 ఎకరాలను అదే గ్రామానికి చెందిన ఐదుగురు దళితులకు ఇచ్చారు. మొత్తంగా 12.06 ఎకరాల భూమిని 14 మంది చింతలబెలగాం దళితులకు ఇచ్చారు. ఈ భూమిని వీరు సాగు చేసుకుంటూ జీవించేవారు.

● 1993లో ఆర్థిక పరిస్థితి బాగోలేక వారి భూములను 30 ఏళ్ల పాటు ఆ రెండు గ్రామాల్లో 14 మంది అగ్రకులాల వారికి లీజుకి ఇచ్చారు. కాగా 1994 వరకు వారే భూశిస్తులు చెల్లించారు. అయితే లీజు కాలం పూర్తయిన తర్వాత తమ భూమి ఇవ్వాలని లీజుదారులకు దళితులు అడగ్గా.. వారు ససేమిరా అన్నారు. 'మీ వద్ద అసలు లీజుకు మేం భూములు తీసుకోలేదు. అవి మా జిరాయితీ భూములు' అని వారు దళితులపై ఎదురు తిరిగారు. దీంతో 2024, డిసెంబరు 17న చింతలబెలగాం గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సుల్లో దళితులు ఆధారాలతో సహా దరఖాస్తు చేశారు. రెవెన్యూశాఖ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లింది.



తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న చింతలబెలగాం దళితులు (ఫైల్)

2025, ఆగస్టు 23న ఇరు పక్షాలకు అధికారులు నోటీసులు ఇచ్చారు. ఇక్కడి దళితులు అధికారుల అన్ని విషయాలు తెలిపారు. అయితే దీనిపై వారం రోజుల్లో

(మిగతా 8వ పేజీలో...)

రైతుల మోముల్లో ఆనందం

- సందడిగా అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ నిధులు విడుదల
- చెక్కులు పంపిణీ చేసిన ప్రజాప్రతినిధులు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ నిధులను బుధవారం రైతుల ఖాతాల్లో జమ చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. రైతులకు సంబంధిత చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం జిల్లాలో..

పార్వతీపురం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ నిధుల జమ కార్యక్రమాన్ని బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతుల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు, కేంద్ర ప్రభుత్వం రూ.రెండు వేల వంతున కలిపి మొత్తం రూ.7వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేశారు. రెండో విడతలో జిల్లాలో మొత్తం 1,22,260 మంది రైతులకు రూ.83.33 కోట్లు జమ చేశారు.



అన్నదాత సుఖీభవ చెక్కును పంపిణీ చేస్తున్న కిమిడి నాగార్జున

జగన్ హయాంలో ధర్నాలు చేస్తేనే నగదు..

- టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున

గజపతినగరం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వం హయాంలో అన్నదాత సుఖీభవ నగదు ధర్నాలు చేస్తే తప్ప రైతులకు అందేది కాదని టీడీపీ జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. బుధవారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలోని శ్రీ కన్వెన్షన్ హాల్‌లో నియోజకవర్గ పరిధిలో గల 45,075 మంది రైతులకు రూ.29కోట్ల 64లక్షల అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ అధికారంలో ఉన్న ఐదేళ్లలో ధాన్యం కొనుగోలు చేసినా ధర్నాలు చేస్తే.. నగదు జమ చేసే వారన్నారు. ప్రస్తుతం ధాన్యం ఇచ్చిన 48 గంటల్లోనే వారి ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామన్నారు. ఏఎంసీ చైర్మన్ పి.వి.వి.గోపాలరాజు, మాజీ మంత్రి, జనసేన పీఏసీ నాయకులు పడాల అరుణ, నాయకులు కొండపల్లి కొండలరావు, బీజేపీ రాష్ట్ర నాయకులు రెడ్డి పావని, గజపతినగరం, గంట్యాడ, బొండపల్లి, జామి మండల పార్టీ అధ్యక్షులు గంట్యాడ శ్రీదేవి, కొండపల్లి భాస్కరనాయుడు, రాపాక అచ్చుంనాయుడు, పోలుపర్తి స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

కోతల సమయంలో ఎంతో మేలు..



అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ నగదు రావడంతో వ్యవసాయ పనులకు రుణం తీసుకోవలసిన ఇబ్బంది లేకుండా పోతోంది. కోతల సమయంలో నగదు రావడం ఆనందదాయకం. గతంలో కూలీల ఖర్చులకు గ్రామాల్లో రుణాలు తీసుకోవలసి వచ్చేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ప్రభుత్వం అందజేస్తున్న రూ.7వేలతో వరి కోతలు, ఇతర ఖర్చులకు సరిపోతుంది.

-సూరెడ్డి సన్యాసప్పడు, రైతు, కోనిస

మాట ప్రకారం నగదు జమ..



కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు సరైన సమయంలో నగదు అందిస్తోంది. దీంతో రైతులు వ్యవసాయం చేసేందుకు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఏడాదిలో మూడు పర్యాయాలు రూ. 20 వేలు నగదు రైతుల ఖాతాలో జమ కావడంతో పాటు ధాన్యం డబ్బులు 48 గంటల్లో మా ఖాతాల్లో జమ చేయడం కూటమి ప్రభుత్వానికే చెల్లింది.

-మీసాల రామసత్యం, రైతు, ముచ్చర్ల

రైతు సంక్షేమమే లక్ష్యం

- ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్

రాజాం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): తమది రైతు సంక్షేమ ప్రభుత్వమని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అన్నారు. బుధవరం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీలో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకాన్ని ఆయన ప్రారంభించారు. నియోజక వర్గ పరిధిలోని 46వేల మంది రైతులకు రూ.25 కోట్లు అందజేస్తున్నట్టు తెలిపారు. వ్యవసాయశాఖ ఏడీ కె.చంద్ర రావు, ఏఓ చీకటి రఘునాథ్, తహశీల్దార్ ఎం.రాజశేఖర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు నంది సూర్యప్రకాష్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు సులమల వెంకటమన్మథ రావు, తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ కొల్ల అప్పలనాయుడు, పిన్నింటి మోహన్‌రావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్

- **ప్రతి ధాన్యం గింజనూ కొనుగోలు చేస్తాం..**

ఈ ఏడాది రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజనూ కొనుగోలు చేసి తీరుతామని ఎమ్మెల్యే కోండ్రు అన్నారు. బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటీలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. జిల్లాలో రాజాం నియోజక వర్గం ధాన్యం ఉత్పత్తిలో మొదటి స్థానంలో ఉందన్నారు. వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

రైతులు లేకపోతే మనుగడ లేదు

- ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర

పార్వతీపురం రూరల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): రైతులు లేకపోతే మన మనుగడ ఉండదని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. బుధవారం అడ్డాపుశీల గ్రామంలో అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా రైతులకు చెక్కులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సాంకతికత ఎంత పెరిగినా రైతులు లేకపోతే పట్టెడన్నం తినలేమని అన్నారు. పార్వతీపురం నియోజకవర్గంలోని 25,807 మంది రైతుల ఖాతాల్లో రూ. 17 కోట్ల 20 లక్షలు జమ చేసినట్టు తెలిపారు. కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తింపజేసేందుకు ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపూడి శ్రీనివాసరావు, కొప్పల వెలమ సంక్షేమ బోర్డు డైరెక్టర్ గొట్టాపు వెంకట్‌నాయుడు, ఏఎంసీ చైర్మన్ గౌరి, నాయకులు పెంకి వేణుగోపాలరావు, బోను దేవీ చంద్రమౌళి, గుంట్రెడ్డి రవికుమార్, మజ్జి వెంకటేష్ పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే విజయచంద్ర

హామీని నిలబెట్టుకుంటున్నారు..

'ఎన్నికల్లో ఇచ్చిన హామీని సీఎం చంద్రబాబు నిలబెట్టుకుంటున్నారు. రెండో విడత సకాలంలో రైతుల ఖాతాల్లో నగదు జమ చేయడం ఆనందంగా ఉంది' అని రైతు భాస్కరరావు అన్నారు.



చెక్కు అందజేస్తున్న విప్ జగదీశ్వరి

అన్నదాతకు అండగా ఉంటాం

- ప్రభుత్వ విప్ జగదీశ్వరి

కురుపాం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): రైతులకు అండగా ప్రభుత్వం ఉంటుందని విప్ జగదీశ్వరి అన్నారు. అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ నిధులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి బుధ వారం విడుదల చేశారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతుల ఖాతాల్లో నిధులు జమ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లో గల 39,084 మంది రైతుల ఖాతాల్లో రూ.26.94 లక్షలు జమ చేస్తున్నట్టు తెలిపారు. లబ్ధిదారులకు నమూనా చెక్కు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కద్రక కళావతి తదితరులు పాల్గొన్నారు.

రైతుల శ్రేయస్సే ధ్యేయం

- ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు

గరివిడి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): రైతుల శ్రేయ స్సే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు అన్నారు. గరివిడిలోని ఎస్ఆర్‌కే కళాశాలలో అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని 36 వేల 916 మంది రైతులకు రూ.24 కోట్ల 32 లక్షలు జమ అవుతాయని తెలిపారు. తమ ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తుందన్నారు. గుర్ల మండలం కెల్లలో స్టీల్‌ప్లాంట్ నిర్మాణం చేపట్టి ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తున్నామన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కళావెంకటరావు

ఇది రైతుల ప్రభుత్వం

- ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ

వీరఘట్టం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): తమది రైతుల ప్రభుత్వమని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. వీరఘట్టంలో బుధవారం అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ నిధుల జమ కార్యక్ర మంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని చెప్పారు. నియోజకవర్గంలో 33,107 వేల మంది రైతులకు నిధులు జమ అవుతాయన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు పండించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలకొండ సబ్ కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాథ్, తహశీల్దార్ సాయి కామేశ్వరరావు, ఎంపీడీవో బి.వెంకటరమణ, ఏడీఏ రత్నకుమారి, ఏవోఏ సౌజన్య, పాలకొండ నియో జకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పడాల భూదేవి, పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, కర్నేన అప్పల నాయుడు, ఉదయ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే జయకృష్ణ

సాయాన్ని సద్వినియోగం చేసుకోండి

- ఎమ్మెల్యే లోకం నాగమాధవి

పూసపాటిరేగ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే లోకం నాగమాధవి అన్నారు. కుమిలిలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బుధవారం ఎమ్మెల్యే లోకం నాగమాధవి, మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు చేతుల మీదుగా అన్నదాత సుఖీభవ కార్యక్ర మాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నెల్లిమర్ల నియోజకవర్గంలో 27,603 మంది రైతుల ఖాతాల్లో రూ.17కోట్ల 90లక్షలు జమ చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కంది చంద్రశేఖర్, పార్లమెంట్ అధికార ప్రతినిధి గేదెల రాజారావు, మాజీ సర్పంచ్ దల్లి ముత్యాలరెడ్డి, మండల వ్యవసాయశాఖ అధికారి నీలిమ తదితరులు పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే లోకం నాగమాధవి, కర్రోతు బంగార్రాజు

సమాజ సంపద బాలలు

- వారి రక్షణకు ప్రత్యేక చట్టాలు
- ప్రభుత్వం సైతం పటిష్ఠ చర్యలు
- నేడు అంతర్జాతీయ బాలల హక్కుల పరిరక్షణ దినోత్సవం



- రాజాం మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థినికి వివాహం చేయాలని కుటుంబ సభ్యులు నిశ్చయించారు. కానీ ఆ బాలికకు ఇష్టం లేదు. దీంతో చైల్డ్‌లైన్ టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయడంతో అధికారులు వచ్చి వివాహాన్ని అడ్డుకున్నారు. తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ చేసి... ఆ బాలిక చదువుకునేందుకు దోహదపడ్డారు.
- 'నాకు తల్లిదండ్రులు లేరు. చిన్నప్పటి నుంచి బంధువుల సహకారంతో చదువుకుంటున్నాను. నాకు ఈ హాస్టల్ లో ఉండి చదువుకోవడం ఇష్టం లేదు. దయచేసి నాకు వేరే పాఠశాలకు తరలించండి' అంటూ ఓ బాలిక 1098 నెంబరు ద్వారా అధికారులకు సమాచారం ఇచ్చింది. వారు వచ్చి అర్హత, ఆసక్తి ప్రకారం ఇతర హాస్టల్‌లో చేర్పించారు.

రాజాం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రతి దేశంలో బాలలకు రాజ్యాంగం ద్వారా కొన్ని హక్కులు సంక్రమిస్తాయి. కానీ సద్వినియోగం చేసుకునేది కొందరే. అందుకే ప్రాథమిక స్థాయి నుంచి బాలలు తమ హక్కులపై అవగాహన పెంచుకుంటే అవి తమ జీవితానికి పునాదిలా ఉపయోగపడతాయి. ప్రభుత్వం బాలల హక్కులను కాపాడుతూ వారికి చట్టపరమైన రక్షణ కల్పిస్తోంది. కానీ చాలామంది సద్వినియోగం చేసుకోవడం లేదు. దీంతో పుట్టిన వెంటనే పసికందులను వదిలేయడం, వారు అనాథలుగా మిగలడం, బాల కార్మికులుగా మారడం, దొంగతనాల వంటి నేర ప్రవృత్తి వైపు మళ్లడం పరిపాటిగా మారుతోంది. అందుకే బాలల రక్షణ చట్టాలను పటిష్టంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో బాలలకు హక్కులు, ప్రభుత్వాలు కల్పించిన రక్షణ చర్యలపై అవగాహన కల్పించాలి.

● పెరుగుతున్న బాల్య వివాహాలు..

జిల్లాలో బాల్య వివాహాలు ఎక్కువగా ఉండడం ఆందోళన కలిగిస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్ లో11, మేలో7, జూన్‌లో2 బాల్య వివాహాలను అధికారులు అడ్డుకున్నారు. గత ఏడాదిలో 168 వివాహాలను అడ్డుకున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. అడ్డుకోనివి అంతకుమించి ఉన్నట్టు తెలుస్తోంది. కుటుంబ అవసరాలు, బాధ్యతల పేరిట బాల్య వివాహాలు పెరుగుతున్నాయి. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే.. అధికారులకు సమాచారమిస్తే చర్యలు తీసుకుంటారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతారు. బాల్య వివాహాలను నియంత్రించేందుకుగాను విద్యాసంస్థల్లో 11 నుంచి 18 ఏళ్లలోపు విద్యార్థులతో సఖి, యువ బృందాలను ఏర్పాటు చేశారు. ఇందులో 15 నుంచి 20 మంది సభ్యులు ఉంటారు. నెలలో మూడుసార్లు ఐసీడీఎస్ సిబ్బంది సమావేశాలు నిర్వహించి పర్యవేక్షించాలి. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్టు తెలిస్తే ఈ కమిటీలకు సమచారం అందిస్తే వెంటనే అధికారులు స్పందించి అడ్డుకుంటారు.

● అండగా చైల్డ్‌లైన్..

బాలలు వేధింపులకు గురైతే చైల్డ్‌లైన్ అండగా నిలుస్తుంది. గత 27 సంవత్సరాలుగా ఈ విభాగం సేవలందిస్తోంది. గత రెండేళ్లగా మహిళ, శిశు సంక్షేమాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న బాలల సంరక్షణ కమిటీ దీనిని పర్యవేక్షిస్తోంది. జిల్లాలో 2023 జూలై నుంచి ఇప్పటి వరకూ 616 మంది బాలలు చైల్డ్‌లైన్‌ను ఆశ్రయించినట్టు తెలుస్తోంది. 18 ఏళ్లలోపు వయసున్న వారు ఎలాంటి ఇబ్బందులను ఎదుర్కొన్నా 1098ను ఆశ్రయిస్తే సిబ్బంది నేరుగా చేరుకొని వారిని రక్షిస్తారు. ఇంటి నుంచి పారిపోయిన పిల్లలు, అనాథలు, బాల కార్మికులు, వేధింపులు, బాల్య వివాహానికి గురైనవారు, ఆదరణ, సంరక్షణ లేనివారు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవచ్చు.

● పటిష్ఠ చర్యలు..

జిల్లాలో బాలల రక్షణకు పటిష్ఠ చర్యలు చేపడుతున్నట్టు యంత్రాంగం చెబుతోంది. కార్మిక, సాంఘిక సంక్షేమ, పోలీసు శాఖల సాయంతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ చర్యలు చేపడుతోంది. జనవరి, జూన్ నెలల్లో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. మరోవైపు అనాథ బాలికలను గుర్తించి బాలసదన్‌లలో చేర్పిస్తున్నారు. జిల్లాకు సంబంధించి విజయనగరం, గజపతినగరం, బొబ్బిలిలో బాల సదన్‌లు ఏర్పాటు చేశారు. ఈ బాల సదన్‌లో 1 నుంచి 5వ తరగతి వరకూ ఉండగా.. తరువాత వీరిని కేజీబీవీల్లో చేర్పించి విద్యను అందిస్తున్నారు. జిల్లాలో శిశుగృహాని నడుపుతున్నారు. అక్కడ ఐదేళ్లలోపు చిన్నారులు ఇబ్బందుల్లో ఉంటే సంరక్షిస్తున్నారు. ఇప్పటి వరకూ 97 మంది చిన్నారులను అలాగే సంరక్షించారు. 51 మంది చిన్నారులను దత్తత ఇచ్చారు.

- చిన్నారుల కోసం ప్రభుత్వం మిషన్ వాత్సల్య పథకాన్ని అమలు చేస్తోంది. తప్పిపోయినవారు, అనాథలు, దొంగతనం చేసిన, నేరం అంగీకరించిన పిల్లలను రక్షించడం పథకం ముఖ్య ఉద్దేశం. కేంద్ర మహిళ, శిశు సంక్షేమ శాఖ ఈ పథకాన్ని నిర్వహిస్తోంది.
- కేరింగ్స్ చైల్డ్ అడాప్షన్ రిసోర్స్ ఇన్ఫర్మేషన్ అండ్ గైడెన్స్ సిస్టం, చైల్డ్‌కేర్ సెంటర్లు సైతం బాలల కోసం ఏర్పాటు చేసినవే.

● అందరి బాధ్యత..

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత. వారికి ప్రత్యేక చట్టాలు, హక్కులు ఉన్నాయి. సమాజంలో ఏ ఆదరణ లేని శిశువులు, చిన్నారులకు రక్షణ కల్పించే సంస్థలను సైతం ప్రభుత్వం ఏర్పాటు చేసింది. విద్యాలయాలు, వసతిగృహాల్లో చిన్నారులను వేధింపులకు గురిచేస్తే 1098 ను సంప్రదించాలి.

-రుక్సానా సుల్తానా బేగం, ఐసీడీఎస్ పీడీ, విజయనగరం

బాలల సంరక్షణ చట్టాలు

● బాల్య వివాహ నిషేధ చట్టం ● బాల కార్మిక నిషేధ చట్టం ● బాల నేరస్థుల న్యాయ చట్టం ● అక్రమ రవాణా నిషేధ చట్టం ● సంరక్షకులు లేదా పోషకుల చట్టం ● దత్తత చట్టం ● బాలల హక్కుల సంరక్షణ చట్టం ● జాతీయ బాలల విధానం ● జాతీయ బాలల కార్యాచరణ ప్రణాళిక.

దేదీప్యమానంగా పద్మనాభుని దీపోత్సవం

- పోటెత్తిన భక్తులు



పూజలు చేస్తున్న దృశ్యం



దీపాలు వెలిగిస్తున్న భక్తులు

పద్మనాభం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): అనంత పద్మనాభుని దీపోత్సవం బుధవారం సాయంత్రం కన్నులపండువగా జరిగింది. ఏటా కార్తీక బహుళ అమావాస్య రోజున నిర్వహించే ఈ ఉత్సవానికి ఈ ఏడాది భక్తులు భారీగా తరలివచ్చారు. చలిని కూడా లెక్క చేయకుండా వేకువజామునే పద్మనాభం చేరుకుని మెట్లకు పసుపు, కుంకుమ బొట్లు పెట్టుకుంటూ గిరిని అధిరోహించారు. అక్కడ అనంత పద్మనాభుడిని దర్శించుకున్నారు. అనంతరం కొండ దిగువన కుంతీమాధవస్వామి, నారాయణేశ్వరస్వామి, మత్స్యమూర్తి ఆలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళ రాలేమని భావించిన కొందరు ఉదయాన్నే మెట్లపై దీపాలను వెలిగించేశారు.

కుంతీమాధవస్వామి ఆలయం నుంచి సాయంత్రం నాలుగు గంటల సమయంలో శ్రీదేవి, భూదేవ సమేత అనంతపద్మనాభుని ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన గరుడ వాహనంపై నిలిపి తప్పెటగుళ్లు, పులివేషాలు, కోలాటం బృందాల ప్రదర్శనల నడుమ ఊరేగింపుగా తొలి పావంచా వద్దకు తీసుకువచ్చారు. అక్కడ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 5.30 గంటలకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్వామివారికి పూజలు చేశారు. తొలి పావంచాల వద్ద జేగంట కొట్టగానే భక్తులు మెట్లపై అప్పటికే సిద్ధం చేసుకున్న దీపాలను ఒక్కసారిగా వెలిగించారు. దీంతో ఆ ప్రాంతమంతా దేదీప్యమానమైంది. కొండపైన, దిగువన భక్తులకు దాతలు ఉచితంగా ప్రసాదాలు పంపిణీ చేశారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చీ ఆదేశాల మేరకు నార్త్‌జోన్ ఏసీపీ అప్పలరాజు ఆధ్వర్యంలో 500 మంది పోలీసులు ట్రాఫిక్ నియంత్రణతోపాటు, శాంతిభద్రతలు, ఇతర బందోబస్తు పనులు చేపట్టారు. కమాండ్ కంట్రోల్ ఏర్పాటుచేసిన పోలీసులు సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాల ద్వారా ఉత్సవం మొత్తాన్ని పర్యవేక్షించారు. ఉత్సవానికి సినీ హీరో బెల్లంకొండ శ్రీనివాస్ హాజరయ్యారు. ఆయన ఎమ్మెల్యే గంటాతో కలిసి తొలి పావంచా వద్ద స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గాడు వెంకటప్పడు, టీడీపీ సీనియర్ నాయకులు దామోదరరావు, నగేష్‌కుమార్ పాల్గొన్నారు.

గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలి

- మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విజయనగరం టౌన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): గెలుపు ఓటములను క్రీడాకారులంతా సమానంగా తీసుకోవాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సర్ విజ్జీ క్రీడామైదానంలో అండర్ 19 జిల్లా స్థాయి బాలుర టీ-20 క్రికెట్ పోటీలను బుధవారం ఎంపీ కలిశెట్టి, ఎమ్మెల్యే అదితిగజపతిరాజులతో కలసి ఆయన ప్రారంభించారు. ముందుగా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు టాస్ వేయగా... మంత్రి బ్యాటింగ్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం క్రీడాకారులకు అండగా ఉంటుందన్నారు. గ్రామీణ స్థాయి నుంచి క్రీడాకారుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసే విధంగా త్వరలో ఉత్తరాంధ్ర స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటుకు ప్రణాళిక రూపొందిస్తామన్నారు. జిల్లా కేంద్రంలో గోవా గవర్నర్ పూసపాటి అశోక్‌గజపతిరాజు తండ్రి పీవీజీ ఏర్పాటు చేసిన 70 ఎకరాల సువిశాల విజ్జీ క్రీడా మైదానం ఎంతోమంది క్రీడాకారులను అందించిందని చెప్పారు. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ క్రీడల్లో ఓడినా మరలా విజయం వైపు అడుగులు వేయాలన్నారు. ఎమ్మెల్యే అదితిగజపతిరాజు అభ్యర్థన మేరకు ఎంపీలాడ్స్ నుంచి రూ.10లక్షలు విజ్జీ మైదాన అభివృద్ధికి మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. ఎమ్మెల్యే అదితిగజపతిరాజు మాట్లాడుతూ విజయం సాధించడమే క్రీడాకారుల లక్ష్యంగా ఉండాలన్నారు. పోటీల్లో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 12 జట్లు తలపడుతున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా క్రికెట్ అసోషియేషన్ కార్యదర్శి పి.సీతారామరాజు, కోశాధికారి పి.వి.ఎస్.ఎస్. వర్మ, డీఎస్ రాజు మనవరాలు తులసి, శిరీష్ నాయకులు ఐ.వి.పి.రాజు, ఏఎంసీ చైర్మన్ కర్రోతు నరసింగరావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గంటా రవి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్

ఏటీఎంలు ఏర్పాటు చేయాలి

● ఎన్‌సీఏపీ ప్రమాణాలకు లోబడి కాలుష్యం ఉండాలి: కలెక్టర్ రామసుందర్ రెడ్డి



మాట్లాడుతున్న కలెక్టర్ రామసుందర్ రెడ్డి

విజయనగరం కలెక్టరేట్ నవంబరు 19(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వాహన కాలుష్యం కొలిచేందుకు ఆటోమెటిక్ టెస్టింగ్ మిషన్లన (ఏటీఎం) ఏర్పాటు చేయాలని కలెక్టర్ రామసుందర్ రెడ్డి ఆదేశించారు. పట్టణాల్లో ఎన్‌సీఏపీ ప్రమాణాలకు లోబడి కాలుష్యం ఉండాలని చెప్పారు. బుధవారం కలెక్టరేట్‌లో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన 2.8 కోట్లు నిధులు విజయనగరం నగర పాలక సంస్థలో ఉన్నాయని వాటితో పార్కులు అభివృద్ధి, 80 వేలు మొక్కలు పంపిణీ, వివిధరహదారులు విస్తరణ పనులు పూర్తి చేయాలన్నారు. సమావేశంలో కాలుష్య నియంత్రణ మండలి ఇంజనీర్ సరిత, మునిసిపల్ కమీషనర్ నల్లనయ్య పాల్గొన్నారు.

నేడు షెడ్యూల్డ్ కులాల కమిషన్ పర్యటన

జిల్లాలో గురువారం ఏపీ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్ ఛైర్మన్ కేఎస్ జవహర్ ఆధ్వర్యంలో పర్యటించనున్నట్లు కలెక్టరు రామసుందర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ జడ్పీ అతిథిగృహంలో షెడ్యూల్ కుల సంఘాల ప్రతినిధులతో కలిసి వినతులు స్వీకరిస్తారు. మధ్యాహ్నం జిల్లా అధికారులతో కలెక్టరేట్‌లో సమావేశం, ఐదు నుంచి ఆరు గంటల వరకూ జడ్పీ అతిథిగృహంలో వినతులు స్వీకరిస్తారని పేర్కొన్నారు.

తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం లేకుండా చూడాలి

జిల్లాలోని తాగునీటి సరఫరా విషయంలో నిర్లక్ష్యం లేకుండా సురక్షిత నీటిని సరఫరా చేయాలని కలెక్టర్ కోరారు. కలెక్టరు అధ్యక్షతన వాటర్ అండ్ శానిటేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జేజేఎం కింద చేపట్టిన పనులను లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఈనెల 19 నుంచి డిసెంబరు 10 వరకూ గ్రామాల్లో మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కవిత, జడ్పీ సీఈవో సత్యనారాయణ; డ్వామా పీడీ శారద, ఐసిడిఎస్ పీడి విమలరాణి పాల్గొన్నారు.



శృంగవరపుకోట: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రామసుందర్‌రెడ్డితో కలిసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి



విజయనగరం రూరల్: గుంకలాంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అదితి గజపతిరాజు



డెంకాడ: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

● జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు ప్రజాప్రతినిధులు, అధికారులు తెలిపారు. బుధవారం జిల్లాలోని పలుచోట్ల ఖరీఫ్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.

● విజయనగరం రూరల్,నవంబరు 19 (ఆంధ్రజ్యోతి):మండలంలోని గుంకలాంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే అదితి గజపతిరాజు ప్రారంభించారు. రైతు భరోసా, పీఎం కిసాన్ నిధులు విడుదల కావడం తో రైతులతో గ్రామంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్మన్ పాలవలస యశస్వి పాల్గొన్నారు.

●డెంకాడ, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): మండలంలోని చొల్లంగిపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే లోకం నాగమాధవి ప్రారంభించారు. కార్యక్రమంలో విజయనగరం డివిజన్ వ్యవసాయ సహాయక సంచాలకులు నాగభూషణరావు, తహసీల్దార్ రాజారావు, ఎంపీడీవో భవాని, ఏవో టి.సంగీత, ఎస్ఐ సన్యాసినాయుడు, టీడీపీ, జనసేన నాయకులు పాల శ్రీను, టి.ప్రకాష్, సూరిబాబు, ఏఈఓ రామకోటి పాల్గొన్నారు.

● శృంగవరపుకోట (వేపాడ), నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) వేపాడ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ధాన్యం కొనుగోలు కేం ద్రాన్ని కలెక్టర్ ఎస్.రామచందర్ రెడ్డి, ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ గొంప కృష్ణ, టీడీపీ మండలాధ్యక్షుడు గొంప వెంకటరావు, కోట్యాడ రమణ మూర్తి, పోతల రమణ, తహసీల్దార్ రాములమ్మ, సీఎస్‌డీటీ ఇందిర, ఏవో ఎం.స్వాతి పాల్గొన్నారు.

రైతులకు న్యాయం చేయండి

చీపురుపల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి):అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ యోజన వంటి పథకాలు పొందలేకపోతున్న రైతులకు న్యాయం చేయాలని చీపురుపల్లికి చెందిన టీడీపీనాయకులు కోరారు.ఈ మేరకు జేసీ సేథుమాధవన్‌కు దన్నాన రామచంద్రుడు,గవిడి నాగరాజు, శనతిశ్రీనివాసరావు, ఇజరోతు రాంబాబు బుధవారం వినతిపత్రం అందజేశారు.దేవర పొదిలాం, జి.అగ్రహారం, ఇటకర్లపల్లితదితర ఈనాం గ్రామాల రైతులకు అన్నదాత సుఖీభవ వంటి పథకాలు అందడం లేదని జేసీకి వివరించారు.

లెప్రసీపై అప్రమత్తంగా ఉండాలి

జామి, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ లెప్రసీపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా ప్రోగ్రాం అధికారి నత్రాదీప్‌చంద్ తెలిపారు. బుధవారం అలమండ పీహెచ్‌సీ పరిధిలో వైద్యాధికారి వినీత ఆధ్వర్యంలో కుష్ఠువ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు.

ఎస్.కోటలో సహకార వారోత్సవాలు

శృంగవరపుకోట,నవంబరు 19 (ఆంధ్రజ్యోతి):ఎస్.కోట పీఏసీఎస్‌కార్యాలయంలో బుధవారం 72వ అఖిలభారత సహకార వారోత్సవాలు నిర్వహించారు.ఈసందర్భంగా సంఘ చైర్మన్ గొర్రిపాటి సింహచలంనాయుడు జెండా ఆవిష్కరించారు. సభ్యులు గేదెల శ్రీను, వబ్బిన గౌరిశ్వరీలతో సంఘ అభివృద్ధికోసం చర్చించారు. కార్యక్రమంలో అచ్చెంనాయుడు, జగదీష్, శ్రీను పాల్గొన్నారు.

పన్నులు వసూలు చేయాలి

ఎస్.కోట రూరల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి):అనుమతిలేకుండా నిర్మించిన రిసార్ట్ నిర్వాహకులనుంచి పన్నులువసూళ్లు చేయాలని గోపాలపల్లి సర్పంచ్ ఆడారి మహేశ్వరరావు కోరారు. బుధవారం గోపాలపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ విశాఖకు చెందిన ఓ వ్యక్తి పంచాయతీ నుంచి అనుమతి లేకుండా నిర్మించిన రిసార్ట్ నుంచి పన్నులు వసూళ్లు చేయాలని ఇక్కడకు వచ్చిన ప్రతి కార్యదర్శికి చెబుతున్నా పట్టించుకో లేదన్నారు.ఇందులో 80సెంట్లు ప్రభుత్వ భూమి ఉందని తెలిపారు. పన్నువేసి ఆదాయంపెంచాలని, అక్రమంగా ఆక్రమించిన స్థలం స్వాధీనం చేసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదుచేస్తామని పేర్కొన్నారు. కాగా వారిని పిలిపించామని తమ వద్ద ఉన్న కాగితాలు తెస్తామని చెప్పారని కార్యదర్శి గౌరమ్మ తెలిపారు. అలాగే పంచాయతీ అధికారలుఉ నోటీసులిచ్చాక సర్వేచేస్తామని వీఆర్వో చెప్పారు.

ధ్యానం కొనుగోలుపై శిక్షణ

డెంకాడ, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): డెంకాడ ఎంఈవో కార్యాలయంలో బుధవారం ధాన్యం కొనుగోలుపై అధికారులకు శిక్షణ నిర్వహించినట్లు తహసీల్దార్ రాజారావు తెలిపారు. కార్యక్రమంలో ఏడీఏ నాగభూషణరావు, ఏవో టి.సంగీత పాల్గొన్నారు.

సర్‌పై బీఎవ్వోలకు..

లక్కవరపుకోట, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): ఎన్నికల ఓటర్ల సర్వేలో భాగంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్)పై బుధవారం బీఎవ్వోలకు శిక్షణ కార్యక్రమాన్ని తహసీల్దార్ కోరాడ శ్రీనివాసరావు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పూర్తి సర్వే నిర్వహించి కొత్త ఓటర్ల జాబితాను సిద్ధం చేస్తామని తహసీల్దార్ తెలిపారు.

శ్మశానవాటికకు స్థల పరిశీలన

రేగిడి, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): బురాడలో శ్మశానవాటికకోసం ఆర్ఐ గిరి, వీఆర్వో భారతి బుధవారం స్థలాన్ని పరిశీలించారు.శ్మశానవాటికకు స్థలంకోసం గతంలో గ్రామంలోని దళితులు కలెక్టర్, ఇతర అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామ శివార్లలో ఉన్న తోటపల్లి కాలువ వద్ద స్థలం కేటాయించాలని దళితయునియన్ ప్రతినిధులు కేతశంకర్, మోహన్ ఇటీవల పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం అందజేశారు.

దేశ సమగ్రతను కాపాడాలి: ఎమ్మెల్యే



ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు

చీపురుపల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి):దేశ సమగ్రతను కాపాడాల్సిన బాధ్యత యువతపై ఉందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం చీపురుపల్లిలో గాంధీబొమ్మ జంక్షన్ నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకూ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి పురస్కరించుకుని మైభారత్ ఆధ్వర్యంలో ఏక్తా దివస్ కార్యక్రమం పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించారు. బీజేపీ నియోజకవర్గ కోకన్వీనర్ మన్నెపురి శ్రీనివాసరావు నేతృత్వంలో ఆధ్వర్యంలో జరిగినకార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్‌నాయుడు, మాజీ ఎమ్మెల్యే గద్దే బాబూరావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉప్పలపాటి రాజేష్‌వర్మ, డీఎస్పీ రాఘవులు, టీడీపీ అధ్యక్షుడు రౌతు కామునాయుడు, ఆరతి సాహు, ఏఎంసీ వైస్ ఛైర్మన్ దాసరి శివప్రసాద్ పాల్గొన్నారు.

కష్టాల్లో ఉన్న వారికి ప్రభుత్వం ఆసరా: బంగార్రాజు



సీఎంఆర్ఎఫ్ ప్రొసీడింగ్స్ పత్రం అందజేస్తున్న బంగార్రాజు

భోగాపురం, నవంబరు19 (ఆంధ్రజ్యోతి): కష్టాల్లో ఉన్న వారికి ప్రభుత్వం ఆసరాగా ఉంటుందని మార్క్‌ఫెడ్ ఛైర్మన్, నెల్లిమర్ల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు తెలిపారు. బుధవా రం మండలంలోని పోలిపల్లిలో సీఎం సహాయనిధి నుంచి మంజూ రైన పరిహార పత్రాలను బాధితు లకు అందజేశారు. కార్యక్రమంలో నీలాపు అప్పలరామిరెడ్డి, మైలపల్లి ఎల్లాజి, కోరాడతాతారావు పాల్గొన్నారు.

అటవీ సిబ్బందికి కొండచిలువ అప్పగింత



పట్టుబడిన కొండచిలువ

రాజాం రూరల్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): మండలంలోని బొద్దాంలో కొండచిలువ కూలీలను భయభ్రాంతులకు గురిచేసింది. గ్రామానికి చెందిన రైతు రాజశేఖర్ వరిపంటను కూలీలు బుధవారం కోస్తున్న సమయంలో కొండచిలువ కనిపించడంతో భయాందోళనకు గురయ్యారు. దీంతో స్నేక్ క్యాచర్ రమణయ్యకు సమాచారం మేరకు పట్టుకుని గోనెసంచిలో ఉంచి అటవీశాఖ అధికారులకు అప్పగించారు.

విశ్వశాంతికి ప్రతిరూపం సత్యసాయిబాబా

● జిల్లాలో సత్యసాయి శతజయంత్యుత్సవాలు

లక్కవరపుకోట, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): విశ్వశాంతికి ప్రతిరూపం సత్యసాయి అని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. బుధవారం లక్కవరపుకోటలో సత్యసాయి శతజయంత్యుత్సవాలు పురస్కరించుకుని మందిరంలో పూజలు నిర్వహించారు. గంగుబూడి సాయి భక్తులు బాబా శతజయంతి పురస్కరించుకుని అన్న సమారాధన నిర్వహించారు. ఉత్సవాల్లో ఏఎంసీ డైరెక్టర్ కల్లద్దాల శ్రీను, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

●విజయనగరం టౌన్/రూరల్,నవంబరు19(ఆంధ్రజ్యోతి):సత్యసాయి ప్రేమస్వరూపుడని ఎమ్మెల్యే పూసపాటి అదితిగజపతిరాజుతెలిపారు. విజయనగరంలోని ఓం మందిరంలో సత్యసాయిజయంతిఉత్సవాల్లో మేయర్ వెంపడాపువిజయలక్ష్మితో కలిసి పాల్గొన్నారు.ఈసందర్భంగా వృద్ధులకు సంఘంఆధ్వర్యంలో వస్త్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు మకరందరెడ్డి పాల్గొన్నారు. అలాగే ఎంఆర్ స్టేడియం వెనుక రోడ్డులో గల పుటపర్తి సత్యసాయి బాబామందిరంలో శతజయంతి వేడుకలను ఎమ్మెల్యే అదితి గజపతిరాజు ప్రారంభించారు. అనంతరం సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు నిరుపేద, పేదలకు బియ్యం, ఇతర నిత్యావసరాలు అందజేశారు.

●కొత్తవలస, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): కొత్తవలసలో సత్యసాయి ప్రశాంతి మందిరంలో సత్యసాయి జయంత్యుత్సవాలు పురస్కరించుకుని 25 మంది గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు.కార్యక్రమంలో సేవాసమితి కన్వీనర్‌రవికుమార్ పాల్గొన్నారు.

●భోగాపురం,నవంబరు19(ఆంధ్రజ్యోతి):ముంజేరులో సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం మహిళా దినోత్సవం పురస్కరించుకుని 100 మంది మహిళలతో లక్ష తులసీ పత్రాలతో బాబావారికి అర్చన కార్యక్రమం నిర్వహించారు.

సీతారాముల సన్నిధిలో ఎంపీ కలిశెట్టి

నెల్లిమర్ల,నవంబరు19(ఆంధ్రజ్యోతి):రామతీర్థం రామస్వామివారి దేవస్థానాన్ని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు బుధవారం సందర్శించారు. సీతారాములను దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఆయన వెంట గేదెల రాజారావు ఉన్నారు.

కనీస వేతనం రూ.10 వేలు చెల్లించాలి

కొత్తవలస, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): గ్రీన్‌అంబాసిడర్లు, మంచినీటి సరఫరా చేసేవారికి, వీధిదీపాలను వేసేవారికి జీవో-680 ప్రకారం కనీస వేతనం రూ. పది వేలు చెల్లించాలని హైకోర్టు ఆదేశాలను ప్రభుత్వం అమలు చేయాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి గాడి అప్పారావు కోరారు. ఈ మేరకు బుధవారం ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు.

సమగ్రశిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విజయనగరం కలెక్టరేట్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): సమస్యలు పరిష్కరించాలని సమగ్రశిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులు కోరారు. బుధవారం ఏపీసీ రామారావుకి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం కోసం ఈనెల 24నకలెక్టరేట్ వద్ద ధర్నాచేస్తున్నట్లు ఉద్యోగుల సంఘఅధ్యక్షులు కాంతారావు తెలిపారు.

ప్రతి ఒక్కరికీ ఓటుహక్కు కల్పించాలి

గజపతినగరం, నవంబరు19(ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతిఒక్కరికి ఓటు హక్కు కల్పించేందుకు బీఎల్వోలు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ బి.రత్నకుమార్ కోరారు. తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్వోలతో సమావేశం జరిగింది. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ అప్పికొండ సత్యవతి, ఆర్ఐ అప్పలరాజు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

హాకీ పోటీలకు విద్యార్థుల ఎంపిక

దత్తిరాజేరు, నవంబరు19(ఆంధ్రజ్యోతి): మండలంలోని షికారుగంజి మోడల్ స్కూల్‌విద్యార్థులు స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి అండర్-19 హాకీ పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ ఎం.ఈశ్వరరావు తెలిపారు. ఈనెల 18న విజ్జి స్టేడియంలో జరిగిన హాకీ జట్టు ఎంపికలో ప్రతిభ కనబరిచి తాటిపూడి వంశీ, బొత్సస్వప్న, ఎన్.జ్యోత్స్నలు రాష్ట్రస్థాయిపోటీలకు ఎంపికయ్యారని చెప్పారు. ఈనెల 22, 23, 24 తేదీల్లో అనకాపల్లిలో జరిగే పోటీలకు హాజరవుతారని తెలిపారు. ఈ మేరకు పీడీ రాజేష్, విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

●గరివిడి, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): మండలంలోని తోండ్రంగివలస పాఠశాల విద్యార్థులు ఇటీవల విజయనగరం విజ్జి స్టేడియంలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ అండర్-19 హాకీ క్రీడల్లో సత్తాచాటినట్లు పీఈటీ లక్ష్మణ్ తెలిపారు. ఈ మేరకు రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 22,23,24 తేదీల్లో అనకాపల్లిలో జరగబోవు పోటీల్లో పాల్గొనున్నట్లు చెప్పారు.

●నెల్లిమర్ల, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): మండలంలోని బొప్పడాం ఉన్నత పాఠశాలకు చెందిన 20 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి అండర్-14,17,19 హాకీ పోటీలకు ఎంపికయ్యారని వ్యాయామఉపాధ్యాయుడు యర్ర సూర్యారావు తెలిపారు. రాష్ట్రస్థాయి అండర్14 విభాగం పోటీలు నెల్లూరు జిల్లా చంద్రగిరిలో, అండర్-17 విభాగ పోటీలు విక్రమ్‌సింహపురి విశ్వవిద్యాలయం నెల్లూరు జిల్లాలో, అండర్ -19 విభాగంపోటీలు అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో జరుగుతాయని చెప్పారు.

యోగా పోటీలకు వియ్యంపేట విద్యార్థి..


కొత్తవలస, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వియ్యంపేట జడ్పీహైస్కూల్‌లో చదువుతున్న జి.యోగేంద్ర రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం గోవిందరాజు తెలిపారు. బొబ్బిలిలోని జరిగిన అండర్-17 కేటగిరిలో జిల్లాస్థాయిపోటీల్లో యోగేంద్ర ప్రతిభకనబరిచి రాష్ట్రస్థాయిపోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. ఈ నెల 23 నుంచి బాపట్ల జిల్లాలో జరిగే పోటీల్లో పాల్గొనున్నట్లు తెలిపారు.

తైక్వాండో పోటీలకు జిల్లా క్రీడాకారులు..

విజయనగరం టౌన్, నవంబరు10(ఆంధ్రజ్యోతి):జిల్లాకు చెందిన ఏడుగురు క్రీడాకారులు జాతీయ స్థాయి తైక్వాండో చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికయ్యారని తైక్వాండో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గురానా అయ్యలు తెలిపారు. విజయనగరంలో విలేకరులతో మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్‌లోని బరేలిలో ఈనెల 21నుండి 23 వరకూ సీనియర్ క్యాడెట్ జాతీయస్థాయి పోటీలు జరుగుతాయని చెప్పారు. ఇటీవల అనంతరపురం జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లాకు చెందిన ఏడుగురు క్రీడాకారులు బంగారుపతకాలు సాధించారని చెప్పారు. సమావేశంలో కార్యదర్శి సీహెచ్‌వేణుగోపాలరావు, జనసేన నాయకులు ఆదాడ మోహన్, కోచ్‌లు యశస్విని, చైతన్యలు పాల్గొన్నారు.

అనధికార నిర్మాణాలు చేపడితే చర్యలు

● విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య



విజయనగరం టౌన్: రికార్డులు పరిశీలిస్తున్న నల్లనయ్య

విజయనగరం టౌన్, నవంబరు19 (ఆంధ్రజ్యోతి): అనధికార నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య తెలిపారు. బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రణాళిక కార్యదర్శులతో సమీక్షించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్, బీపీఎస్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

విధులపై నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదు

సచివాలయ ఉద్యోగులు విధులపై నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని కమిషనర్ పి.నల్లనయ్య హెచ్చరించారు. విజయనగరం నగరపాలకసంస్థలోని 1, 2, 4 సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా తొలుత సచివాలయంలోని హాజరుపట్టిని, ప్రజా ఫిర్యాదులు పరిష్కార విధానాన్ని పరిశీలించారు. సిబ్బంది పనితీరు సక్రమంగా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్తి, నీటిపన్ను వసూళ్లలో వెనుకబడి ఉండడంపై మండిపడ్డారు.

ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలి

రాజాం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఇంటి పన్నులు, కొళాయిలు బిల్లులు సకాలంలో చెల్లించాలని మునిసిపల్ కమిషనర్ కె.రామచంద్రరావు సూచించారు. బుధవారం మునిసిపాలిటీలోని వస్త్రపురికాలనీ, ఆదర్శనగర్ కాలనీలో వార్డు సచివాలయ ఉద్యోగులు ఇంటి పన్నులు, కొళాయి బిల్లుల వసూళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటివరకూ మునిసిపాలిటీ పరిధిలోని రూ.3.50 కోట్లు ఇంటి పన్నులు వసూల్లు చేయవాల్సి ఉండగా ఇంతవరకు రూ 1.50 కోట్లు వసూలుచేసినట్లు చెప్పారు. సచివాలయ ఉద్యోగులు, మునిసిపాలిటీ రెవెన్యూ అధికారులు సమన్వయంతో మార్చి నాటికి వసూలులక్ష్యం పూర్తిచేయాలని నిర్ణయించామని, చెప్పారు. కొళాయి బిల్లులు ఐదేళ్ల నుంచి రూ.రెండు కోట్లు వరకు పెండింగ్‌లో ఉన్నాయని, ఇంతవరకు 10 శాతం కూడా పూర్తిచేయలేదని చెప్పారు. దీనికి సంబంధించి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి లక్ష్యం పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ల్యాబ్ టెక్నీషియన్ దుర్మరణం

కురుపాం రూరల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి):మండలంలోని గుమ్మ సమీపంలో బుధవారం వేకువజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ల్యాబ్ టెక్నీషియన్, అయ్యప్ప మాలదారకుడు గౌడు హరిప్రసాద్ మృతిచెందారు. బహిర్భూమికి వెళ్తున్న హరిప్రసాద్‌ను కారు బలంగా ఢీకొట్టింది. దాంతో హరిప్రసాద్ అక్కడికక్కడే దుర్మరణం చెందారు. హరిప్రసాద్ నీలకంఠాపురం పీహెచ్‌సీలో కాంట్రాక్ట్‌ప్రాతిపదిక ల్యాబ్‌టెక్నీషియన్‌గా పనిచేస్తున్నారు.ప్రమాదానికి దట్టమైన పొగమంచు కారణమని భావిస్తున్నారు. ఘట నపై కురుపాం ఎస్ఐ నారాయణరావు కేసు నమోదుచేశారు.మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలుఉన్నారు.మృతుడి తండ్రి చబీలాల్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తు న్నారు. కాగా మృతుడి కుటుంబ సభ్యులను ప్రభుత్వవిప్, తోయిక జగదీశ్వరి, మాజీ డిప్యూటీ సీఎం పాములు పుష్పశ్రీవాణి పరామర్శించారు.

వ్యాన్ ఢీకొని ఒకరి మృతి

గరివిడి, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): మండలంలో పీజేపాలెం గ్రామ సెంటర్ వద్ద బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు, స్థానికుల కథనం మేరకు.. రాజాం నుంచి చీపురుపల్లి బైక్‌పై చీపురుపల్లిలో డబ్బులు బకాయిలు వసూలుచేసేందుకు జమ్మాన వెంకటరమణ(40), హరీష్ వస్తున్నారు.అదే సమయంలో రాజాం నుంచి విశాఖ వెళ్తున్న వ్యాన్ వెనుక నుంచి ఢీకొంది. దీంతో బైక్ వెనుకభాగంలో కూర్చొన్న రాజాంకు చెందిన జమ్మాన వెంకటరమణ అక్కడికక్కడే మృతిచెందాడు. బైక్ నడుపుతున్న హరీష్ గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న చీపురుపల్లి సీఐ శంకరరావు, గరివిడి ఎస్ఐ లోకేశ్వరరావు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదుచేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు. హరీష్‌ను చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

10 మందిపై బైండోవర్ కేసుల నమోదు

దత్తిరాజేరు, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): మండలంలోని బెల్టుషాపుల కేసుల్లో పట్టుబడిన పదిమందిపై తహసీల్దార్(ఎస్ఏసీ) హరికిరణ్ ఎదుట హాజరుపరచి బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ జనార్దనరావు తెలిపారు.కార్యక్రమంలో ఎస్ఐలు పి.నరేంద్రకుమార్, పి.శాంతి లక్ష్మి, హెచ్‌సీలు సీహెచ్ లోకాభిరామ్, పీబీఎస్‌వీఆర్.రాజులు పాల్గొన్నారు.

●గుర్ల, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): అనధికార మద్యం విక్రయిస్తూ పట్టుబడిన పదిమందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటరావు తెలిపారు ఈ మేరకు తహసీల్దార్ సమక్షంలో 10 మందికి ఏడాది పాటు బైండోవర్ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో డీటీ నారాయణమ్మ వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు.

వంతెన సామగ్రి స్వాధీనం

సంతకవిటి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలో వాల్తేరు వద్ద నాగావళినదిపై నిర్మాణంలో ఉన్న బలసరేవు వంతెన సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.సంతకవిటి ఎస్ఐ గోపాలరావు కథనం మేరకు.. బలసలరేవు వంతెనకు సంబంధించి 16 బ్యాటరీలు, 20 సెంట్రింగ్ ఐరన్‌సీట్లు గతనెల 21నచోరీకిగురయ్యాయి.సుపర్‌వైజర్ ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదుచేశారు. మండలంలోని సిరిపురం పంచా యతీకి చెందిన పెరుమాలిప్రసాద్, కర్నేన ప్రసాద్, గణపూరు సంతోష్‌తో పాటుఓ మైనర్‌ను శేషాద్రిపురం జంక్షన్‌లో బుధవారం అదుపులో తీసుకు న్నారు. ఈమేరకు నిందితులను అరెస్టుచేసి చోరీచేసిన సొత్తు స్వాధీనం చేసుకొని, వారినిరిమాండ్‌కు తరలించారు.

సాగర్ కవచ్ పక్కాగా నిర్వహించాలి: డీఎస్పీ

భోగాపురం, నవంబరు19 (ఆంధ్రజ్యోతి): భోగాపురం, పూసపాటిరేగ మండలాల తీరప్రాంత గ్రామాలు, హైవేకు వచ్చే మార్గాల్లో గురు, శుక్రవారాల్లో సాగర్ కవచ్ పక్కాగా నిర్వహించాలని విజయనగరం డీఎస్పీ ఆర్.గోవిందరావు కోరారు. బుధవారం భోగాపురం పోలీస్ స్టేషన్ ఆవరణలో సముద్రం, హైవేకు వచ్చే మార్గాలపై కోస్టల్ మెరైన్ ఎక్సర్ సైజ్ (సాగర్‌కవచ్) కార్యక్రమం నిర్వహించేందుకు పోలీసులతో చర్చించారు. కార్యక్రమంలో భోగాపురం సీఐ కె.దుర్గాప్రసాదురావు, మెరైన్ సీఐ బీవీజే రాజు, ఎస్ఐలు వి.పాపారావు,మెరైన్ ఎస్ఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సమస్య పరిష్కారానికి ఒకతాటిపైకి రావాలి

భోగాపురం, నవంబరు19(ఆంధ్రజ్యోతి): ప్రజల ఆరోగ్యం పారిశుధ్యంపైనే ఆధారపడిఉందని, సమస్యను పరిష్కరించుకొనే విధంగా ఇరు వర్గాలు ఒకతాటిపైకి రావాలని సిద్దార్థకాలనీ వాసులకు పోలీసులు సూచించారు. బుధవారం ముంజేరు పంచాయతీ సిద్దార్థకాలనీలో మురుగు కాలువ నిర్మాణసమస్యపై సీఐ కె.దుర్గాప్రసాదరావు ఆదేశాల మేరకు పోలీసులు ఇరువర్గాల వారికి అవగాహన కల్పించారు. కాగాఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో స్వరూపారాణి, సీఐ దుర్గాప్రసాదరావు, ఎస్ఐ పాపారావు సిద్దార్థా కాలనీలో మురుగు కాలువ నిర్మాణ సమస్యపై చర్చించారు.

కనీస అవసరాలు తీర్చడమే ధ్యేయం

గరివిడి, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): ప్రజలకు కనీస అవసరాలు తీర్చడమే ధ్యేయమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్‌నాయుడు తెలిపారు. బుధవారం బాగువలసలో ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ ఇంటికి వెలుగు, ప్రతీ పొలానికి సాగునీరందించేందుకు టీడీపీ కృషి చేస్తుందన్నారు.

బినామీలపై విచారణ చేపట్టండి

ఎస్.కోట రూరల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): జిందాల్ పరిశ్రమ ద్వారా కొంతమంది బినామీలు లక్షలు తిన్నారని, ఈ విషయంపై కలెక్టర్ విచారణ నిర్వహించాలని రైతుసంఘం నాయకుడు చల్లాజగన్ కోరారు. బుధవారం మండలంలోని బొడ్డవరలో జిందాల్ నిర్వాసితులు 157వ రోజు నిరసన దీక్ష నిర్వహించారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌తో ప్రమాదం

రాజాం రూరల్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంవల్ల పెనుప్రమాదం పొంచిఉందని పర్యావరణమిత్ర అవార్డు గ్రహీత టీటీవీ రమణమూర్తి తెలిపారు.బుధవారం మునిసిపాలిటీ పరిధిలోని డోలపేట జడ్పీఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు ప్లాస్టిక్ వినియోగంవల్ల కలిగే అనర్థాలను వివరించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాను, వేణు, మురళీకృష్ణ పాల్గొన్నారు.

చిన్నారుల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

రాజాం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారుల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని అడిషనల్ ఐసీడీఎస్ పీవో చౌదరి సన్యాసమ్మ ఆదేశించారు.బుధవారం మునిసిపాలిటీ పరిధిలోని మారుతీనగర్, డోలపేట అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమయపాలన పాటించాలని కోరారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం

(5వ పేజీ తరువాయి)

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. దళారుల మాటలు విని మోసపోవద్దన్నారు. ప్రతి రైతు కొనుగోలు కేంద్రానికి ధాన్యం తరలించి గిట్టుబాటు ధరను పొందాలని సూచించారు. ఒకే పంటను వేయడం వల్ల నష్టాలు తప్పవన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిం చుకుని సాగు చేపట్టాలని తెలిపారు. నానో యూరియా, డీఏపీల ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, జిల్లా వ్యవసాయా. దికారి అన్నపూర్ణ, సాలూరు ఏఎంసీ ఛైర్మన్ సూర్యనా రాయణ, ఎంపీపీ బి.ప్రమీల, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మావోయిస్టుల ప్రభావం లేదు: ఎస్పీ

(5వ పేజీ తరువాయి)

ప్రత్యేక క్రైమ్ స్పాట్ వాహనాలు ఎంతగానో దోహదపడతాయని ఎస్పీ మాధవరెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో క్రైమ్ స్పాట్ వాహనాలను ప్రారంభించారు. ఈ వాహనాల్లో ఫోరెన్సిక్ కిట్లు, డిజిటల్ డాక్యుమెంటేషన్ పరికరాలు, ప్రాథమిక సాక్ష్య సేకరణ సాధనాలు ఏర్పాటు చేసినట్టు వివరించారు. ప్రజా భద్రత కోసం నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ థామస్ రెడ్డి, సీఐ శ్రీనివాసరావు, ఏఆర్ ఆర్ఐ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పేదల భూముల్లో పెద్దల పాగా!

(5వ పేజీ తరువాయి)

నివేదిక ఇవ్వాలని కలెక్టర్ , సబ్ కలెక్టర్ ఆదేశించినా మండల రెవెన్యూశాఖ స్పందించలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ● 1997లోనే లీజుదారులకు వత్తాసు పలుకుతూ రికార్డులను తారుమారు చేసి డీ పట్టా భూములను జిరాయితీ భూములుగా రెవెన్యూశాఖ మార్చిందని దళితులు చెబుతున్నారు. ఫెయిర్ అడంగల్, 10(1) అడంగల్, మాన్యువల్ 1బీ వంటి అన్ని హక్కు పత్రాలు తమకే ఉన్నప్పటికీ న్యాయం జరగడం లేదని వీరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాపర్టీ ఆఫ్ ట్రాన్స్‌ఫర్ (పీవోటీ) యాక్ట్ నిబంధనలు పాటించలేదని వాపోతున్నారు. ● 2025, అక్టోబరు 4న జిల్లా విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ (డీవీఎంసీ)లో కూడా దళితులు ఫిర్యాదు చేశారు. ఈ ఏడాదిలో రెండు, మూడుసార్లు తహసీల్దార్ కార్యాలయం ముందు వారు నిరసన కార్యక్రమాలు చేపట్టారు.

వారి ఇళ్ల స్థలాల్లో జగనన్న లేఅవుట్

● 1976లో చింతలబెలగాం దళితులకు 1.15 ఎకరాలను ఇళ్ల స్థలాల కింద కేటాయించారు. 35 కుటుంబాలకు 3 సెంట్లు చొప్పున ఇవ్వడమే కాకుండా ఇందిరా ఆవాస్ యోజన (ఐఏవై) పథకం కింద అప్పటి అధికారులు ఇళ్లు నిర్మించారు. వాటిల్లో పాతికేళ్ల పాటు దళితులు నివాసం ఉన్నారు. అయితే ఆయా ఇళ్లు శిథిలావస్థకు చేరడంతో పక్కనే ఉన్న భూమిలో ఇళ్లు నిర్మించుకొని వారు జీవిస్తున్నారు. కాగా దళితులకు ఇచ్చిన 1.15 ఎకరాల్లో గతంలో అధికారులు జగనన్న లేఅవుట్లు వేశారు. ఇదేమిటని ప్రశ్నించిన వారిపై వైసీపీ నాయకులు బెదిరించి.. కేసులు కూడా పెట్టారని బాధితులు చెబుతున్నారు. 2020-24 వరకు ఆందోళన కార్యక్రమాలు చేపట్టామని, ఆ తరువాత కలెక్టర్, సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందని దళితులు వాపోతున్నారు.

శ్మశానవాటిక, చెరువు ఆక్రమణ

● ఆ గ్రామంలో చెరువులు, శ్మశాన వాటికలకు దిక్కులేకుండా పోయింది. సర్వే నెంబరు 46లో ఐదెకరాల స్థలం ఉండేది. ఇందులో సర్వే నెంబరు 46/1లో 2.90 ఎకరాల్లో చెరువు ఉండేది. కానీ కబ్జాలతో ఇప్పుడు కేవలం 60 సెంట్లకే చెరువు పరిమితమైంది.

● మిగిలిన ప్రభుత్వ స్థలంలో దళితుల శ్మశాన వాటిక ఉండేది. కానీ మొత్తం ఆక్రమణకు గురవడంతో ఇప్పుడు కేవలం సెంటున్నర స్థలంలోనే అంత్యక్రియలు నిర్వహించాల్సి వస్తోందని ఆ గ్రామ దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

న్యాయం చేయాలి

చింతలబెలగాం పంచాయతీ పరిధిలో చెరువులు, ఇంటి స్థలాల ఆక్రమణ, డీ పట్టా భూముల రికార్డుల ట్యాంపరింగ్ వ్యవహారాలపై కలెక్టరే స్వయంగా విచారణ చేసి దళితులకు న్యాయం చేయాలి. ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

-టి.ప్రవీణ్‌కుమార్, చింతలబెలగాం, సామాజిక కార్యకర్త

విచారణ చేస్తాం

చింతలబెలగాం, తుమ్మలవలస రెవెన్యూ గ్రామాల పరిధిలో జరిగిన వ్యవహారం ఇటీవల నా దృష్టికి వచ్చింది. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతాం. ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తాం.

- ఎన్.అప్పారావు, తహసీల్దార్, జియ్యమ్మవలస

పుస్తక పఠనం అలవరచుకోండి

పాలకొండ, నవంబరు19 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవరచుకోవాలని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం దాసరి నాగభూషణం అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా బుధవారం పాఠశాలలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో సంస్కృత పండితుడు బొరోతు శంకరరావు, రమేశ్‌కుమార్, నారాయణరావు, బాబూరావు, హరికృష్ణ, విమలకుమారి, శంకరరావు, అప్పారావు, షర్మిలారాణి పాల్గొన్నారు.

'పంచ శివలింగ వైభవం' పుస్తకావిష్కరణ

పాలకొండ, నవంబరు19 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సాయి దుర్గానగర్‌కు చెందిన భాసూరు శివశంకర్ ప్రసాద్ రాసిన పంచ శివలింగ వైభవం పుస్తకాన్ని పట్టణ ప్రముఖులు బుధవారం ఆవిష్కరించారు. స్థానిక అంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో విశ్రాంత గ్రంథాలయాధికారి కనపాక చౌదరినాయుడు తొలుత జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు గంటా సంతోష్‌కుమార్, వ్యాపారవేత్త ఎస్.సుధాకర్, జగన్నాథ శాస్త్రి, చిట్టినాన్న, గోవిందరావు, ప్రసాదరావు, రమేశ్‌బాబు పాల్గొన్నారు.

నేడు మీడియా ప్రతినిధులకు వైద్య శిబిరం

పార్వతీపురం, నవంబరు19 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులకు జిల్లా ఆసుపత్రిలో గురువారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా ఆసుపత్రిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు వైద్య శిబిరం కొనసాగుతుందని వివరించారు.

విద్యార్థినికి అభినందనలు

మక్కువ రూరల్, నవంబరు19 (ఆంధ్రజ్యోతి): ఎ.వెంకంపేట జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని బి.మేనక వాలీబాల్‌లో రాణించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన నేపథ్యంలో బుధవారం ఉపాధ్యాయులు అభినందించారు. రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లోనూ రాణించాలని హెచ్ఎం దేవి, పీడీ ప్రదీప్, పీఈటీ పరశురామ్ ఆకాంక్షించారు.

ప్రజల అభీష్టానికి ప్రాధాన్యం

● మంత్రి సంధ్యారాణి



మంత్రి సంధ్యారాణితో దుగ్గేరు గ్రామస్థులు

సాలూరు, నవంబరు19 (ఆంధ్రజ్యోతి): ప్రజల అభీష్టానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. బుధవారం క్యాంప్ కార్యాలయంలో మక్కువ మండలంలోని దుగ్గేరులో 2 వేల మెగావాట్ల హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు నేపథ్యంలో స్థానికులు ఆమెను కలిశారు. వారి అభిప్రాయాలను మంత్రికి వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా కూటమి ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోదన్నారు. ప్రాజెక్టుకు సంబంధించి ప్రతీ అంశంపై ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటుందన్నారు. పారదర్శకతతో ప్రభుత్వం వ్యవహరిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. దుగ్గేరులో పవరు ప్రాజెక్టు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు కలిగే లాభనష్టాలపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రజలకు నష్టం కలిగించే పనులను ప్రభుత్వం చేపట్టబోదని గిరిజనులకు స్పష్టం చేశారు. దుగ్గేరులో పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు ప్రభుత్వం ఇంతవరకు ఎటువంటి జీవో జారీ చెయ్యలేదన్నారు. తప్పుడు ప్రకటనలను నమ్మవద్దని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గుళ్ల వేణుగోపాలనాయుడు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

24 గంటల్లో ధాన్యం డబ్బులు చెల్లిస్తాం



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జయకృష్ణ

వీరఘట్టం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తామని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. బుధవారం వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 54 ధాన్యం కొనుగోలు కేం ద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీరఘట్టం మండలంలో 19 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాథ్ మాట్లాడుతూ రైతులు తమకు నచ్చిన మిల్లుకు ధాన్యాన్ని అమ్ముకోవచ్చునన్నారు. ఏడీఏ రత్నకుమారి, ఏవో సౌజన్య, తహశీల్దార్ సాయి కామేశ్వరరావు, పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, ఉదయాన ఉదయ్‌భాస్కర్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు అభయహస్తం

●వీరఘట్టం, నవంబరు19 (ఆంధ్రజ్యోతి): సీఎం సహాయనిధి పేదలకు అభయ హస్తమని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. బుధవారం వీరఘట్టంలోని క్యాంప్ కార్యాలయంలో కంబర గ్రామానికి చెందిన వడ్డి ఉమ కు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.31,694 చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ ఆర్థిక తోడ్పాటును అందిస్తోందన్నారు. కార్య క్రమంలో పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, ఉదయాన ఉదయ్‌భాస్కర్, చింతా ఉమ, తూముల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోండి



రగ్గులను పంపిణీ చేస్తున్న హరిబాబు

పాలకొండ, నవంబరు19 (ఆంధ్రజ్యోతి): శీతాకాలం నేపథ్యంలో సబ్ జైలులోని ఖైదీల ఆరోగ్య పరిరక్షణకుచర్యలు తీసుకోవాలని న్యాయసేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి కె.హరిబాబు సబ్ జైలు సూపరింటెండెంట్ బి.జోగులుకు సూచించారు. బుధవారం పాలకొండ సబ్‌జైలును ఆయన సందర్శించారు. ఖైదీలతో మాట్లాడి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. చలి ఎక్కువగా ఉన్నందున వేడివేడిగా ఆహారాన్ని అందించాలన్నారు. తాగునీరు కూడా వేడిగా ఉండాలని సూచించారు. అనంతరం చలికాలం దృష్ట్యా ఖైదీలకు రగ్గులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెడ్ వార్డర్ బి.విజయ్‌కుమార్, పోలీస్ గార్డు ఏఎస్ఐ శ్రీనివాసరావు, సిబ్బంది నాగరాజు, సత్యారావు, లక్ష్మనాయుడు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

భూముల రీ సర్వేకు సహకరించండి



రీసర్వేను పరిశీలిస్తున్న డీడీ

మక్కువ రూరల్, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): భూములను రీ సర్వేచేసే సమయంలో సంబంధిత రైతులు సహకరించాలని జిల్లా సర్వేశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి విజ్ఞప్తి చేశారు బుధవారం ఆయన కొయ్యానపేట రెవెన్యూ పరిధిలో భూముల రీసర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ భూములను సర్వే చేయించుకోవడం బాధ్యతగా భావించాలన్నారు. డీడీ వెంట వెంట డీఎస్ఎల్‌వో లక్ష్మణరావు, మండల సర్వేయరు టి.అప్పలరాజు ఉన్నారు.

ఘనంగా మృత్యుంజయుడికి అభిషేకం



అభిషేకం చేస్తున్న అర్చకులు

పాలకొండ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని నక్కలపేటలో వెలిసిన షిర్డీసాయి బాబా సమేత సకల దేవతాలయంలో కొలువుదీరిన మృత్యుంజయస్వామికి బుధవారం ఖర్జూరం, క్రిస్మస్, జీడిపప్పు తదిరత ఎండు ఫలాలను తేనెతో అభిషేకం చేశారు. మాస శివరాత్రి సందర్భంగా స్వామివారికి అష్టోత్తర శతనామావళి, విశేష అభిషేకాలు, ప్రత్యేక బిల్వపత్ర పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు శరత్, సహాయ అర్చకులు అనంత్, ఆకాష్ దినేష్ బృందం వేదమంత్రాలతో పూజలు చేపట్టారు. ఆలయ ధర్మ పల్లా కొండబాబు పర్యవేక్షించారు.

పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ చూపండి

జియ్యమ్మవలస, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఏటీడబ్ల్యూవో కె.చంద్రబాబు అన్నారు. బుధవారం ఆయన టీకే జమ్ములోని టీడబ్ల్యూఏహెచ్ బాలికల స్కూల్‌కు వెళ్లి అక్కడ పరిస్థితిని పరిశీలించారు. పిల్లల స్క్రీనింగ్ టెస్ట్ చేస్తున్న ఆర్ఆర్‌బీ పురం పీహెచ్‌సీ వైద్యాధికారి సుస్మితతో మాట్లాడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హెచ్ఎం కృష్ణవేణి, హెచ్‌డబ్ల్యూవో మండంగి లక్ష్మి పాల్గొన్నారు.

40 లీటర్ల సారా పట్టివేత

వీరఘట్టం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): హుస్సేన్‌పురం పరిసరాల్లో బుధవారం నిర్వహించిన దాడుల్లో 40 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ కళాధర్ తెలిపారు. ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామన్నారు.

దేశ సమైక్యత.. సర్దార్ కృషి ఫలితమే



ర్యాలీలో ఎంపీ, ఎమ్మెల్యే తదితరులు

బెలగాం, నవంబరు19 (ఆంధ్రజ్యోతి): దేశ సమైక్యత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి ఫలితమేనని రాజ్యసభ సభ్యుడు పాక సత్యనారాయణ అన్నారు. బుధవారం పట్టణంలో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో మేరా యువ భారత్ ఐక్యత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీతో పాటు ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర, కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి, ఎస్పీ మాధవరెడ్డి, సబ్ కలెక్టర్ వైశాలి హాజరయ్యారు. స్థానిక జిల్లా కార్యాలయ సముదాయ భవనం నుంచి జీజే కళాశాల వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ వల్లభాయ్ పటేల్ విశేష కృషి ఫలితంగా అఖండ భారత్ సాధ్యమైందని గుర్తు చేశారు. ఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత హైదరాబాద్, ట్రావెల్‌కోర్, జమ్మూకశ్మీర్, జునాగఢ్ తదితర సంస్థానాధిపతులు దేశంలో కలవకుండా స్వతంత్రంగా ఉండేందుకు ప్రయత్నించగా దాన్ని వల్లభాయ్ పటేల్ అడ్డుకున్నారన్నారు. ఆయన త్యాగాన్ని గుర్తించిన ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచంలో అతి పెద్ద విగ్రహాన్ని నెలకొల్పారన్నారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలోవిద్యార్థులు పాల్గొన్నారు.

పురటాల పోలమాంబకు కిరణ స్పర్శ



విగ్రహానికి తాకిన సూర్య కిరణాలు

పాలకొండ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): స్థానిక నాగవంశపువీధి జంక్షన్‌లోని పురటాల పోలమాంబ విగ్రహానికి బుధవారం తెల్లవారి సూర్య కిరణాలు తాకాయి. ఆ సమయంలో అమ్మవారిని సందర్శించేందుకు భక్తులు పోటీపడ్డారు. ఆలయ అర్చకులు వేమకోటి రవిశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అప్పుడప్పుడు సూర్యకిరణాలు అమ్మవారిని తాకుతాయని అర్చకులు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో లక్ష్మీ కుబేర వ్రతాలు

పాలకొండ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): స్థానిక సత్యసాయి మందిరంలో బాబా శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం సత్యసాయి సేవకులు ఆర్.కిషోర్ తదితరుల ఆధ్వర్యంలో మహిళలు లక్ష్మీ కుబేర వ్రతాలు నిర్వహించారు. అర్చకులు రామశేషు ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ఇసుక రీచ్ పరిశీలన

కొమరాడ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఇసుక అక్రమ తరలింపు కథనంపై 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని కూనేరు, రామభ ద్రపురం ఇసుక రీచ్‌ను తహసీల్దార్ సత్యనారాయణ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఇసుక రీచ్ వద్ద వాహనాలు ఏవీ లేవన్నారు. కూనేరు, రామభ ద్రపురం ఇసుక రీచ్‌కు ఎలాంటి అనుమతులు లేవన్నారు. ప్రజల అవసరం మేరకు ఇసుక వినియోగించుకోవచ్చన్నారు. ఆయనతో ఆర్ఐ రామచంద్రరావు, వీఆర్‌వో క్రాంతి పాల్గొన్నారు.

రైతు బజారుకు ప్రతిపాదన

కురుపాం, నవంబరు19 (ఆంధ్రజ్యోతి): కురుపాంలో రైతులు బజారు ఏర్పాటుకు ప్రతి పాదించనట్లు కురుపాం ఏఎంసీ ఛైర్మన్ కడ్రక కళావతి అన్నారు. బుధవారం కురుపాం ఏఎంసీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు బజారు ఏర్పాటు, నూతన ఏఎంసీ కార్యాలయం భవనం పూర్తి చేయాడానికి, కాంపౌండ్ వాల్ నిర్మాణం ప్రతిపాదనలు చేసారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు డొల్లు కిశోర్, ఏఎంసీ కార్యదర్శి ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

ఆలయంలో మంత్రి పూజలు

సాలూరు, నవంబరు19 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో కన్యకాపరమేశ్వరి ఆలయాన్ని బుధవారం రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నసమారాధనలో ఆమె పాల్గొన్నారు

కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకోండి

భామిని, నవంబరు19 (ఆంధ్రజ్యోతి): భామినిలో పత్తి కేంద్రాన్ని రైతులు వినియోగించుకోవాలని పత్తి కొనుగోలు అధికారి వాష్నర్ కోరారు. బుధవారం ఆయన పత్తి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం రైతు సేవా కేంద్రం, సివిల్ సప్లై గోదాంను పరిశీలించారు. సీసీఐ ద్వారా 8 శాతం తేమ ఉంటే పత్తి క్వింటా మద్దతు ధర రూ.8,110, అలాగే 12 శాతం ఉంటే రూ.7,758కు కొనుగోలు చేస్తామన్నారు.

గురుకుల విద్యార్థికి అభినందనలు



విద్యార్థిని అభినందిస్తున్న ప్రభుత్వ విప్ జగదీశ్వరి

కొమరాడ, నవంబరు19 (ఆంధ్రజ్యోతి): గుమ్మలక్ష్మీపురంలో నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో అండర్-14 విభాగంలో కొమరాడ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన ఏడో తరగతి విద్యార్థి తిమ్మక యుగంధర్ సత్తా చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా యుగంధర్‌తో పాటు విద్యార్థికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుచిజీ కమలహాసన్, గురుకుల పాఠశాల ప్రధానాచార్యుడు డి.లక్ష్మణరావులను ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అభినందించారు.

కుదమలో అగ్ని ప్రమాదం

● 35 ఎకరాల్లో చెరుకు పంట దగ్ధం



దగ్ధమైన చెరుకు పంట

జియ్యమ్మవలస, నవంబరు19 (ఆంధ్రజ్యోతి): కుదమ పంచాయతీ పరిధిలో బుధవారం జరిగిన అగ్ని ప్రమాదంలో 35 ఎకరాల చెరుకు పంట దగ్ధమైంది. మధ్యాహ్నం 12 గంటల సమయంలో రైతు మరడాన మోహనరావు పొలంలో ప్రారంభమైన మంట 35 ఎకరాలకు వ్యాప్తిచెందింది. దీంతో మరడాన ధనంజయనాయుడు, మోహనరావు, ఎం.రాంబాబు, ఎం.వెంకటనాయుడు, పల్ల సాయిరాం, పల్ల నారాయణరావు, పల్ల ఉదయ్‌కుమార్, పాతర్లపల్లి సింహాచలం, పి.లక్ష్మి, పొదిలాపు సీతారాం, బుచ్చిశెట్టి రాము, అప్పిశెట్టి జోగిశెట్టి, మిరియాల శంకరరావు, తదితర రైతులకు చెందిన చెరుకు పంటఅగ్నికి ఆహుతైంది. దాదాపు రూ. 20 లక్షల ఆస్తి నష్టం సంభవించిందని రైతులు చెబుతున్నారు. అగ్ని ప్రమాదం విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బందికి హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నప్పటికీ ఫలితం లేకపోయింది. వరి చేను అడ్డంగా ఉండటంతో వాహనం ముందుకు కదలలేని పరిస్థితి నెలకొంది. దాంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని వారు కోరారు.

తాడికొండ పీహెచ్‌సీలో ఆకస్మిక తనిఖీ

గుమ్మలక్ష్మీపురం, నవంబరు19 (ఆంధ్రజ్యోతి): తాడికొండలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం డిప్యూటీ డీఎంహెచ్‌వో పద్మావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం తిక్కబాయిలోని హాస్టల్‌ను సందర్శించారు. సిక్ రూమ్‌లోని విద్యార్థులు, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. హెచ్ఎం వేణుగోపాల్‌తో మాట్లాడారు. విద్యార్థులకు విష జ్వరాలపై అవగాహన కల్పించాలన్నారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలను చెప్పాలన్నారు. హిమోగ్లోబిన్ 7 శాతం తక్కువ ఉన్నవారికి ఉదయం, రాత్రి ఒక ఐరెన్ మాత్రలను వేయించాలన్నారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించారు. ఆమెతో పాటు ఎంఎల్‌హెచ్‌పీ యమున, హెచ్ఏఎస్ రత్న ప్రసాదరావు, ఏఎన్ఎంలు పుష్పలత, కాంచన ఉన్నారుపాల్గొన్నారు.

సెయిలింగ్ యూనిట్ స్థాపనకు చర్యలు

గరుగుబిల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): తోటపల్లి పరిసర ప్రాంతాలో చిన్నారులకు అవసరమైన సెయిలింగ్ యూనిట్ స్థాపనకు దృష్టి సారిస్తున్నట్టు ఆస్ట్రేలియాకు చెందిన క్రిస్ మిచెల్ తెలిపారు. బుధవారం విశాఖలో పలు ప్రాంతాలను సందర్శించి అనంతరం మన్యం జిల్లా పరిధిలోని తోటపల్లి. జంఝావతి ప్రాజెక్టులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫౌండర్ ఆఫ్ ఇంటర్నేషనల్ హంస సెయిలింగ్ బోట్స్ కార్యక్రమం విస్తరించనున్నామన్నారు.

తెలుగు వీర మహిళలకు వనభోజనాలు

సీతానగరం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): జోగింపేట రిసార్ట్‌లో ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర సతీమణి, టీడీపీ మహిళా విభాగం నాయకురాలు బోనెల అనూష ఆధ్వర్యంలో తెలుగు వీర మహిళలకు కార్తీక వనభోజన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే విజయచంద్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలకు ప్రత్యేక బృందాలు

జియ్యమ్మవలస, నవంబరు19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను పూర్తి పరిశీలనకు ప్రభుత్వం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసింది. బుధవారం ఐటీడీఏ డిప్యూటీ డీఈవో ఎస్.జ్ఞానప్రకాశ్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం పీటీ మండ, టీకే జమ్ము, ఆర్ఆర్‌బీ పురం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను సందర్శించింది. పాఠశాలల్లో విద్యా సంబంధ, సంక్షేమం, పరిశుభ్రత అంశాలపై ఆరా తీశారు. అలాగే ఉపాధ్యాయుల పనితీరు, పాఠశాలల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఈవో జ్ఞానప్రకాశ్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమశాఖ డైరెక్టరేట్ ఆదేశాల మేరకు ఆశ్రమ పాఠశాలను సందర్శిస్తున్నామన్నారు. తుది నివేదికను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి అందజేయనున్నామన్నారు. కార్యక్రమంలో నోడల్ హెచ్ఎం వి.ధనంజయ నాయుడు, అల్లు రవిప్రసాద్, జీసీడీవో పి.కొండమ్మ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

జియ్యమ్మవలస, నవంబరు19 (ఆంధ్రజ్యోతి): కుదమ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో నిర్వహణ పనుల నిమిత్తం గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ శంకరరావు ఓ ప్రకటనలో తెలిపారు. తురక నాయుడు వలస, కదమ, కేటీ వాడ, జీటీ వాడ, ఇటిక పంచాయతీలకు విద్యుత్ సౌకర్యం ఉండదన్నారు.

నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి



మాట్లాడుతున్న రాష్ట్ర పరిశీలకుడు సుదర్శన్

గరుగుబిల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు చొరవ చూపాలని జిల్లా సైన్స్ అధికారి జి.లక్ష్మణరావు, యూనిసెఫ్ రాష్ట్ర పరిశీలకుడు టి.సుదర్శన్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని డాక్టర్ అంబేడ్కర్ గురుకుల కళాశాల ఆవరణలో సమగ్రశిక్ష ఆధ్వర్యంలో ఏటీఎల్ వర్క్‌షాపు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథుగా పాలొగని వారు మాట్లాడారు. విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణలతో పాటు సృజనాత్మకతను వెలికి తీసేందుకు అవసరమైన నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. వికసిత్ భారత్ వైపు అడుగులు వేసేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. శిక్షణలో నోడల్ ప్రిన్సిపాల్ కె.ఈశ్వరరావు, ఎస్‌జీసీడీసీ జి.రాజారావు, ప్రిన్సిపాల్ ఎ.రజనికుమారి, ప్రతినిధులు రమేష్, విజ్ఞాన్, వంశీ, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.